ఆకాశవాణి :: హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.07.2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1) రాష్ట్రంలో రెండో విడత రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించారు. రెండో విడతలో లక్ష నుండి లక్షా 50 వేల లోపు ఉన్న రైతుల వ్యవసాయ రుణాలను ప్రభుత్వం ఈ విడతలో మాఫీ చేస్తుంది.

2) ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం లో 19 శాఖలకు చెందిన గ్రాంట్ల విషయమై శాసన సభలో చర్చ జరుగుతోంది.

3) తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి విష్ణు దేవ్ వర్మ రేపు పదవీ భాధ్యతలు స్వీకరిస్తారు.

4)హైదరాబాద్ లో ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ నేటి నుంచి ఇంటింటి సర్వే చేపట్టింది.

Early- రెండో విడత పంట రుణాలు:

రాష్ట్రంలో పంట ఋుణ మాఫీ కార్యక్రమంలో రెండో విడతలో లక్షన్నర రూపాయియాల వరకు రుణాలను ఈ రోజు ప్రభుత్వం మాఫీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు ఋుణ మాఫీ ని విడుదల చేశారు. శాసన సభ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రైతు రుణమాఫీ రెండో విడత నిధులను లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ అధినాయకులు ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాల మలివిడత మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. లక్షలాది మంది రైతుల ఇళ్ళలో పండుగ లాంటి వాతావరణం నెలకొందనీ అన్నారు. కార్పొరేట్ కంపెనీల యజమానులు, రుణాలను ఎగవేస్తున్న సందర్భాలున్నాయనీ, గత పదేళ్ళలో 14 లక్షల కోట్ల రూపాయిలను ఎగవేశారన్నారు. కానీ రుణం ఎగవేసిన రైతులు లేరనీ చెప్పారు. సాగు చేసే రైతులు ఆర్థిక సంక్షోభంలో ఉండకూడదన్న ఉద్దేశ్యంతోనే ఋుణ మాఫీ చేపట్టినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణా లో కూడా గత ప్రభుత్వం రైతులకు న్యాయం చేయలేదని ఆరోపించారు. 6 వేల 198 కోట్ల రూపాయిలతో 6 లక్షల 50 వేల రైతు కుటుంబాలకు ఈ విడతలో మేలు జరుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు.

1) బైట్ ----- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2) ఈ కార్యక్రమంలో పాల్గోన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ

ASEMBLY GRANTS

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం లో 19 శాఖలకు చెందిన గ్రాంట్ల విషయమై శాసన సభ చర్చను చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున పశుసంవర్ధక, మత్స్య విభాగాలు, క్రీడలు, యువజన సేవలు, సామాజిక సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించిన గ్రాంట్లను మజూరు చేయాలని మంత్రులు శాసనసభను కోరారు. నీటి పారుదల, పౌరసరఫరాలు, వ్యవసాయం, పర్యాటకం, పర్యావరణం అడవులు, , పంచాయితీరాజ్, మహీళా అభివృద్ధి, శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రివెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్-పౌరసంబంధాల శాఖలకు గ్రాంట్ల విడుదల కోరుతూ, సంబంధిత శాఖల మంత్రులు ప్రతిపాదించారు. కాగా కేటాయింపుల విషయమై శాసనసభలో ఈ రోజు వరుసగా రెండో రోజు చర్చ కొనసాగింది. MSL

ADD ASSEMBLY GRANTS

గ్రాంట్లు-కాంగ్రెసు:

ధాన్యం సేకరణ, సంబంధిత అంశాలపై స్పష్టమైన విధి విధానాలను రూపొందించాలని కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని కోరింది. అధికార కాంగ్రెసు పార్టీ సభ్యులు B మనోహర రెడ్డి శాసనసభ లో వివిధ శాఖల గ్రాంట్ల పై జరిగిన చర్చను ప్రారంభించారు. పౌరసరఫరాల శాఖ, కార్పొరేషన్ ధాన్యం సేకరణ కోసం చేసిన రుణాలలో 6 వేల 3 వందలపైగా కోట్ల రూపాయిల రుణాన్ని గడచిన 8 నెలల్లో ప్రభుత్వం తిరిగి చెల్లించిందనీ, దీనివల్ల ప్రజలపై ఋుణ భారం తగ్గిందని చెప్పారు. కొత్త రేషన్ కార్డులను వేగంగా జారీ చేయాలని కోరారు. దక్షిణ తెలంగాణ పై గత ప్రభుత్వం వివక్ష చూపిందని ఆరోపించారు. అధికార పక్ష సభ్యులు వేముల వీరేశం

మాట్లాడుతూ, గత పదేళ్ళలో నాలుగు వేలమంది పైగా రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారనీ, గత ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలవల్ల, రైతు బంధు పధకాలు వారిని ఆదుకోలేకపోయాయనీ పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే లా ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ కోరారు. -----MSL

ASSEMBLY GRANTS BJP

పూర్తి కావటానికి సిద్ధంగా ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయటానికి తగిన నిధులను కేటాయించాలని BJP శాసనసభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. BJP న్సభ్యుడు హరీష్ బాబు డిమాడ్స్ ఫర్ గ్రాంట్ల పై శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, వచ్చే 5 ఏళ్ళలో 36 లక్షల ఎకరాలకు కొత్తగా ఆయకట్టు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు తగిన నిధులు కేటాయించలేదనీ పేర్కొన్నారు. -----------MSL

BRS CURRENT PAI CM DY CM COMMENTS

గత BRS ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తికిచేసింది ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్నారు. నిన్న శాసన సభలో విద్యుత్ పై జరిగిన చర్చలు బీఆర్ఎస్ సభ్యులు చేసిన ప్రసంగం పై వారు స్పందిస్తూ.... రాష్ట్ర విభజన చట్టంలో యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ తెలంగాణకు ఎక్కువగా కరెంటు ఇవ్వాలని పర్సంటేజ్ పొందుపరచడం వల్ల కరెంటు ఉత్పత్తి పెరిగింది. MSL

GOVERNOR PRAMANA SWEEKARAM

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణు దేవ్ వర్మ రేపు పదవీ భాద్యతలు స్వీకరిస్తారు. గతంలో తాను త్రిపుర ఉప

ముఖ్యమంత్రిగా రాజకీయ పదవిలో బాధ్యతలు నిర్వర్తించానని, ఇప్పుడు రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. రాజ కుటుంబానికి చెందిన విష్ణు దేవ్ వర్మ గతంలో త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్యుత్తు శాఖల మంత్రిగా పనిచేసారు.

DESK

.......................................

CM TEACHERS MEETING

రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలో పదోన్నతి పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం అవుతారు. సుమారు 9 ఏళ్ల తర్వాత ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించిన నేపధ్యంలో ఉపాధ్యాయ సంఘాలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుకునేందుకు ఈ సభ నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న పలు న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించి ఇటీవల పదోన్నతుల ప్రక్రియను ఇటీవల పూర్తి చేయగలిగింది. కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిన్న వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

DESK

GHMC HOUSE TAX SURVEY

హైదరాబాద్ లో ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ నేటి నుంచి ఇంటింటి సర్వే చేయబోతుంది. ఇటీవల జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా సర్వేను

మొదలుపెట్టిన హైదరాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, ఇవాళ్టి నుంచి ఇంటింటికి వెళ్లి భవన నిర్మాణ అనుమతులతో పాటు ఆస్తి పన్ను రశీదులను పరిశీలించనుంది. ఆస్తి పన్ను చెల్లింపుల్లో లోపాలను గుర్తించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ తెలిపింది. పన్నుల ద్వారా ఆదాయాన్ని పెంచి ప్రజలకు మెరుగైన వసతుల కల్పన కోసం నగర పాలక సంస్థ ఈ సర్వేను చేస్తోంది. పన్ను వసూళ్లలో ఉన్న అవకతవకలను .. అక్రమాలను సరిదిద్ది పన్ను రాబడి పెంచేందుకు జీహెచ్ఎంసీ ఇటీవల జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సర్వేను మొదలుపెట్టింది. మొత్తం మూడు దశల్లో ఈ సర్వేను చేసి ఆస్తి పన్ను మదింపు చేయాలని జీహెచ్ఎంసీ రెవెన్యూ విభాగం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.
DESK

NLG NSP WATER
ఎగువ నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో నాగార్జున సాగర్ లో నీటి నిల్వలు పెరుగుతున్నాయి.. శ్రీశైలంలో జల విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు ప్రాజెక్టు 3 క్రస్టు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి ...... లక్షా 43 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.. దీంతో ప్రస్తుతం నాగార్జున సాగర్ వద్ద నీటి మట్టం 516.30 అడుగులకు చేరింది... సాగర్ కుడి కాలువ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు 5 వేల 400 క్యూసెక్కుల, SLBC ద్వారా హైదారాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మరో 450 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు... శ్రీశైలం జలాశయానికి జూరాల.... సుంకేసుల జలాశయాల ద్వారా 4 లక్షల 42 వేల 261 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది.. PTC NLG

WGL FEVER PATIENTS

వరంగల్ జిల్లాలోని ఎంజీఎం ఆసుపత్రికి జ్వరంతో రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ఆస్పత్రిలో ప్రత్యేక ఫీవర్ వార్డు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లావ్యాప్తంగా జలుబు, ఒళ్ళు నొప్పులు, జ్వర లక్షణాలతో ఎంజీఎం ఆసుపత్రికి రోగులు వస్తున్నారు. గత నెల రోజుల కాలంలో ఇప్పటివరకు 1 వెయ్యి 585 మంది జ్వర పీడితులకు 40 మంది డెంగ్యూ బాధితులకు 8 మంది మలేరియా బాధితులకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స అందించారు. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో 40 కి పైగా జ్వర బాధితులు, డెంగీ మలేరియా తో ఒకరిద్దరు చికిత్స పొందుతున్నారు.

PTC WGL

HIGH COURT ON LAND ACQUISATION

రాజీవ్ రహదారిపై .....పారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వరకు 18 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ కోసం భూసేకరణ ప్రక్రియ చట్ట ప్రకారం ఉండాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సికింద్రాబాద్ క్లబ్‌కు నోటీసులు జారీ చేసి అభ్యంతరాలు స్వీకరించాలని స్పష్టం చేసింది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మించే క్రమంలో సికింద్రాబాద్ లోని సికింద్రాబాద్ క్లబ్ కు నష్టం వాటిల్లుతుంది. ఈ క్రమంలో సికింద్రాబాద్ క్లబ్ కార్యదర్శి వేసిన పిటీషన్ పై విచారణ జరిపిన హై కోర్టు ....సికింద్రాబాద్ క్లబ్ అభ్యంతరాలను తెలుసుకున్న తర్వాతే భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని హెచ్ఎండీఏను ఆదేశించింది. పిటిషన్ పై విచారణ ముగిసినట్టు ప్రకటించింది.

DESK

VMLVD CHENNAMNENI RAMESH

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి 2023-24లో మంజూరైన 1.55 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టినందున నిధులు విడుదల చేయాలని.. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభి వృద్ధి పనులకు సాంకేతిక, పరిపాలన అనుమతులు లభించగా.. కొన్నింటికి టెండర్లు కూడా పూర్తయి పనులు మొదలు పెట్టారని తెలిపారు. నియోజకవర్గంలోని వేములవాడ కథలాపూర్, మేడిపల్లి, చందుర్తి, కోనరావుపేట మండలాల్లోని హైలెవల్ వంతెనలు, రోడ్లు, రహదారుల విస్తరణ, ఇళ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధుల విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

PTC RJ SRCL

KODANGAL RLY LINE

వికారాబాద్- పరిగి- కొడంగల్-- నారాయణపేట్-- మక్తల్ మీదుగా ఏర్పాటు చేయనున్న రైల్వే లైన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న అసెంబ్లీలో సమీక్షించారు. దాదాపు 3 వేల 500 కోట్ల రూపాయలతో 145 కిలోమీటర్ల మేర రైల్వే లైను ఏర్పాటు చేయ బోతున్నారు. రైల్వేలైన్ మ్యాప్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు పలు సూచనలు చేశారు.

DESK

RAITHU RUNA MAFEE LEAD

రాష్ట్రంలో రెండో విడత రుణ మాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు 7 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మూడు విడతల్లో రుణ మాఫీ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపోందించింది. రెండో విడతలో లక్షన్నర లోపురుణాలు ఉన్నరైతుల రుణాలు మాఫీ చేయనున్నారు. ఈ నెల 19న మొదటి విడత రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. మొదటి విడతలో సుమారు 10.83 లక్షల కుటుంబాలకు చెందిన పదకొండున్నర లక్షల రైతుల బ్యాంకు ఖాతాల్లో 6 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసింది. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు రుణాలను ఆగస్టు 15లోగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. సంగారెడ్డి జిల్లాలో రెండో విడత రుణమాఫిలో 25 వేల 191 రైతులకు 268 కోట్ల 35 లక్షల మేర లబ్ధి చేకూరుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 వేల 143 మంది రైతులకు 165.82 కోట్ల రూపాయల లబ్ది చేకూకురుతుంది.

DESK / PTC SRD/ STRINGER YDD